చిన్నసాయం

— వైదేహి —



అది నెల్లూరు నుండి మద్రాసుకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ ఆర్. టి. సి. బస్సు. నేను అందులో కండక్టరుగా పని చేస్తున్నాను. అది నెల్లూరు, వదిలితే, గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, ఆరంబాకం తప్ప మరెక్కడా ఆగదు. ప్రయాణం త్వరిత గతిన సాగుతుందని చాలామంది ఆ బస్సునే ఎక్కుతారు.

బస్సు స్టాండు వదిలి బయటి కొస్తూండగా హడావుడిగా ఒక అరవై ఏళ్ళ వ్యక్తి వచ్చి ఎక్కాడు. ఆయనకు నా ప్రక్కన వున్న సీటు యిచ్చాను. సెక్షన్ దాటేలోపల టికెట్లు యిచ్చేయాలన్న ఆదుర్దాలో ప్రయాణీకుల గమ్యస్థానాల నడిగి, టికెట్ పంచింగ్ చేసి యిచ్చి, డబ్బులు వసూలు చేసుకుంటున్నాను. తర్వాత నా ప్రక్కన కూర్చున్న ముసలాయన్నడిగాను. ఆయన మద్రాసు వెళ్లాలన్నాడు. టిక్కెట్టు తీసి ఆయన చేతిలో పెడుతూ ఆయనకేసి చూచాను. ఆయన నన్నే పరీక్షగా చూస్తున్నాడు.

"మీరు... రాఘవయ్య మాస్టారు కదూ ?" ఆయన్ను అడిగాను.

"అవునోయ్. నిన్ను ఎక్కడో చూచి నట్లుంది." అన్నాడాయన నన్ను జ్ఞప్తికి తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ.

"1958లో నేను చెన్నపల్లిపాళెం హైస్కూలులో ఫోర్తు ఫారంలో మీ విద్యార్థిని." అని నన్ను నేను పరిచయం చేసుకున్నాను.

"అవునోయ్. ఇప్పుడు జ్ఞాపకానికొస్తూంది. నీ పేరు గిరిధర్ కదూ ?"

"అవును సార్ !" అన్నాను వినమ్రతగా.

"బాగున్నావా ? పెళ్లి... పిల్లలు...?" అడిగారాయన.

"అన్నీ జరిగిపోయాయి మాస్టారు." అని వివరాలు చెప్పాను.

బస్సు నెల్లూరు టౌన్ దాటి వేగాన్ని పుంజుకుంది. నేను చార్టు ఫిలప్ చేసుకోవడం ప్రారంభించాను రాఘవయ్య మాస్టారు చేతిలో వున్న ఏదో పుస్తకం చదువుకుంటున్నారు.

చార్టు పని పూర్తయింది. ఇక యిరవై మైళ్లలో వున్న గూడూరు చేరేవరకూ నాకు పని లేదు. రాఘవయ్య మాష్టార్ని చూడగనే నాకు నా చదువుకున్న రోజులు జ్ఞప్తికొచ్చాయి.

రాఘవయ్య మాస్టారంటే చండశాశనుడని పేరు. ఆయన తెలుగు పండితుడు. ఆయన పాఠాలు చెప్తూంటే పిల్లలంతా శిలాప్రతిమలై పోయి వినేవాళ్ళు. ఆయన పిల్లలచేత క్రమశిక్షణ పాటింపచేయడంలో గూడా దిట్ట. పిలక జుట్టు, రెండు కళ్ల సందున కుంకుమబొట్టు. నుదురున వీభూదివట్టెలు, మెడలో రుద్రాక్షరమాల గల రాఘవయ్య మాస్టారును చూస్తే ఆయన తెలుగు పండితుడని ఎవరైనా ఇట్టే పసిగట్టేయగలరు.

ఆరోజు ఆయన బమ్మెరపోతన విరచిత భాగవతంలోని ఒక అంశమైన "మాతృహృదయం" అనే పద్యభాగాన్ని చెప్తున్నాడు. పిల్లలంతా శ్రద్ధగా వింటున్నారు. నాకు వున్నట్లుండి పాస్‌కు పోవలసి వచ్చింది. లేచి అడగాలంటే భయంగ వుంది. పాఠం చెప్తూంటే మధ్యలో భంగం కలిగించాననుకుంటాడేమో ? అయినా అది అత్యవసర పరిస్థితి గనుక పైకి లేచి నిలబడ్డాను.

"ఏరా గిరీ ?" పాఠం చెప్పడం నిలిపి, కళ్లద్దాల నుండి నాకేసి చూస్తూ అడిగారు మాస్టారు.

కుడి చేతికున్న అన్ని వేళ్లను మడిచి, చూపుడువేలు మాత్రం సగం వంచి చూపించాను.

"అవన్నీ దొంగవేషాలు. బయట ఐస్ గంట వినిపించిందిగా ? అది కొనడానికేసిన ఎత్తు నాకు పని చెరుపుచేయక కూర్చో." అని కసురుకున్నారు మాస్టారు.

నాకు దాదాపు ఏడుపొచ్చినంత పనైంది. ఆయన కెలా నచ్చచెప్పాలో నాకు తెలియలేదు. దిగాలు ముఖమేసుకొని నా స్థానంలో కూర్చున్నాను. ఒకవైపు పొట్ట ఉబ్బిపోతోంది. ఎప్పుడెప్పుడు ఆ పీరియడ్ అయిపోతుందా అని ఎదురు చూస్తున్నాను.

మాస్టారు చెప్పే పాఠం నా చెవుల కెక్కడంలేదు. ఇంకా ఇరవై నిమిషాలకుగానీ పిరియడ్ పూర్తికాదు. అంతవరకూ ఆపుకొనడం కష్టమనిపించింది.

మళ్లీ పైకి లేచి నిలబడ్డాను.

"ఏరా ?" అన్నారు మళ్లీ.

మళ్లీ వేలు చూపించాను.

"నీకు కాదూ చెప్పేది ?" అన్నారు.

అవసరం అడిగిస్తుందన్నట్లు

"నా బాధ మీకేం తెలుసు సార్ !" అన్నాను ఉక్రోషంగా.

పిల్లలంతా ఫక్కుమని నవ్వేశారు.

"అంతా కొంటెకోణంగులు. మీకు చదువేం అబ్బుతుంది. పో... ఏడ్చిరా ?" అన్నారు మాస్టారు విసుగ్గా.

"అవును సార్! ఇలాంటి అవసరం మీకొచ్చినప్పుడు చెప్తానుండండి." అన్నాను రోషంగా.

ఈసారి మాస్టారు నవ్వాయి.

"అదేంటిరా నాకలాంటి అవసరం వస్తే మాత్రం నీతో చెబుతానా ?" అన్నారాయన.

"ఏమోలే మాస్టారు !" అంటూ బయటకు పరుగెత్తాను.

తిరిగొచ్చిన తర్వాత న్యాకెంతో వూరట కలిగింది. శరీరం నుండి పెద్ద బాధ తొలగి పోయినట్లు రిలీఫ్ పొందాను.

మాస్టారు పాఠం చెప్పడం అయిపోయింది. పిరియడ్ ఇంకా అయిదు నిమిషాలుంది. ఆ టైమ్ గడపడానికి ఆయన మాటల్లోకి దిగారు.

"ఏరా గిరీ నేను పాస్‌కు పోవాలని నీతో చెప్పాల్సివస్తుందంటావా ?" అని అడిగారు నవ్వుతూ.

"లేదులే మాస్టారు. అప్పుడున్న బాధలో అలా అనేశాను. క్షమించండి" అన్నాను, సిగ్గుపడుతూ.

"పర్వాలేదులేవోయ్." అన్నారాయన నవ్వేస్తూ.

పిరియడ్ పూర్తయింది. మాస్టారు వెళ్లిపోయారు.

ఆ సంఘటనను నేను నెమరువేసుకుంటూండగా బస్సు గూడూరు చేరింది. స్టాండులో ప్యాసింజర్లు కొందరు దిగారు, మరికొంద రెక్కారు. బస్సు తిరిగి బయలుదేరింది. టికెట్లు యిచ్చి డబ్బులు వసూలు చేసుకొని వచ్చి మాస్టారు ప్రక్కన కూర్చున్నాను.

"మాష్టారు ! యిప్పుడెక్కడుంటున్నారు ?" అడిగాను నేను.

"మా పెద్దవాడు మద్రాసులో అమృతాంజనం కంపెనీలో పని చేస్తున్నాడు. వాడిదగ్గర వుంటున్నానోయ్ ! రిటైరై నాలుగేళ్లైంది" జవాబిచ్చారాయన.

తర్వాత ఏం ప్రశ్న వెయ్యాలో నాకు తోచలేదు.

* ప్రశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి * ప్రశ్నావళి *

ఎ. ఎల్ ఎన్ — ఉల్లాస్ నగరు

సినిమాలో హీరోయిన్ ఏ చిన్న పని చేసినా అంతా అపుర్వూపంగా మెచ్చుకుంటారు నిజ జీవితంలో ఎన్ని సుగుణాలున్నా హృదయపూర్వకంగా మెచ్చుకోరేం?

★ అది నటన ఇది జీవితం వాస్తవ జీవితంలో పోటీ, అసూయా ద్వేషం — వీటిని అధిగమించి మనిషి ప్రవర్తించడానికి — చాలా యెత్తుకు యెదగాల నటనకా బాధ లేదు హీరోయిన్ డబ్బు పుచ్చుకు నటిస్తుంది చుట్టూ వున్నవాళ్ళూ, డబ్బు పుచ్చుకు — నటిస్తారు! సినీమాలో జీవితం ముచ్చిరేకు. అవసరానికి మెరుపుకోసం వాడడానికేగాని, శాశ్వతంగా నిలచే బంగారం కాదు.

ఎల్ వి ఎస్ — గూడూరు

ఒక మగవాడు ఎంతమంది ఆడవాళ్లతోనైనా తిరగవచ్చు అదే ఒక ఆడది తిరిగితే యెందుకలా యూహపడిపోసుకుంటారు?

★ ప్రకృతి ఆడదానిమీద బాధ్యతలు పెట్టింది కనుక

ఎస్ ఎన్ జి. — సదాశివపేట

ఆడది అబలకాదు సబలకదా! మరి స్త్రీ జీవితాన్ని అరిటాకుతోను అద్దంతోను పోల్చుతారెందుకు?

★ ఆ వంకని వదుల్చుకోడం సులభం కనుక అటువంటి ఉపమానాలనే వాడుతారు!

సి హెచ్ బి ఆర్ -- సికిందరాబాదు

ఆడవాళ్ళు అసలు వినిపించుకోరు.

★ పొరపాటు రావుగారూ, వినడం ఏ చెడ్డైనా చేసే పనే కాని వినిపించుకోడం ఓ కళ అది ఆడదానికి తెలిసినట్టు ఏ మగవాడికీ తెలియదు! మీరేం చెప్తున్నా తను వినదల్చుకున్నవే వినగల నేర్పు ఆడువారిది.

ఎన్ ఎల్ — అంగలూరు

ఆంధ్ర తమిళ ప్రజానీకంచే ఆదర్శభావాలు గల వనితగా పిలుచుకోబడుతున్న మీరు ఆశకు సంకెళ్లు నవలను ఏ ఉద్దేశ్యంతో రాశారు?

★ ఆడదీ సంఘంలో — యెలా వున్నా తప్పుపట్టక మానడంలేదు చదువుకొంటే — యెక్కువ చదివిందని చదవకపోతే చదవలేదని, ఉద్యోగం చేస్తే స్వతంత్రం ప్రకటించిందని ఏదో ఒంకపెట్టక మానరు అలాంటప్పుడు — జాగ్రత్తగా వున్నవాళ్లకే మాటలుపడక తప్పదే — యిక కాంతిలా నమ్మి మోసపోయినదానికి ఏం సానుభూతి చూపిస్తారు! గొడ్డు గోతిలో పడితే — తలో రాయీ విసిరే అనాగరిక మూక ముందు నిస్సహాయంగా బలి అయిపోవడమో, మొండిగా బ్రతకడమో అలవాటు చేసుకోక తప్పదు ఆడపిల్లలకి ఆడదాని పొరపాటు ఆకాశమంత మగవాని పొరపాటు — అలవాటే! అన్నట్టు చూసే ఈ సంఘంలో ముగ్గురమ్మాయిలూ, వారి తమ్ముడూ - ఆదర్శాల శిఖరాన నిలబడి మెట్టు మెట్టుగా తన ప్రమేయం లేకుండానే కిందికి దిగజారిన తండ్రీ — వీరికోసం — ఆ కథ అల్లాను అంతా చదివి 'అయితే ఆడది చదువుకోనక్కర లేదనా మీ ఉద్దేశ్యం'— అంటే నేనేం చెప్పకలను?!

కబీరు — అనంతపురం

స్త్రీ స్వాతంత్ర్యం అంటే స్త్రీ పురుషునితో పోటీచేయడం కాదు

★ మరి?! గుర్తించేదాకా దారి పక్కన వేచివుండడమా? స్త్రీలు పోటీకి దిగుతున్నారని మీరనుకుంటున్నారు న్యాయమైన స్థానంలో నిలబడ్డానికి తాపత్రయపడుతున్నామని మేం అనుకుంటున్నాం వ్యక్తిత్వాల సంఘర్షణ తప్పదు.. భయపడి యెవరి దారిన వారు నడిస్తే— ఇది సమాజమెలా అవుతుంది?!

ఎస్ ఆర్ జి — గుంటూరు

ప్రశ్నావళి శుద్ధదండుగ ఆవిడ యెంత మొత్తుకున్నా ఎవ్వరూ మారరు సిఫార్సులతోనూ, సలహాలతోనూ జీవితాలు బాగుపడవు కాపురాలు చక్కపడవు

★ పోనీ శాసనాలవల్లా, వినాదాలతో చెవులు గింగుర్లెత్తించడంవల్లా, కళ్లు మూసుకుని అంతా బాగానేవుంది అనుకోడంవల్లా — బాగుపడే ఆశ వుందంటారా?! చెవి నిల్లు కట్టుకు పోరగా పోరగా, నస పెట్టగా పెట్టగానైనా కాస్త అప్పుడప్పుడు జ్ఞాపకం రావడం, ఆలోచనలు తలెత్తడం జరుగుతూ వుంటుంది ఆలోచన మార్పుకి నాంది కదా?

బి వి పి — విజయవాడ

ఆడవాళ్లు ఉట్టినే భయపడతారెందుకు? మగవాళ్లు అంతా చెడ్డవాళ్లనా?

★ కాదు భయం రక్షణకు దారి అప భయం వుంటే కాస్త జాగ్రత్తగా వుంటాంకదా?!

"ఎవ్వెంతవరకూ చదివావ్?" అడిగారాయన

"ఎస్సెల్సీ పాసయ్యాను అతి కష్టంమీద ఈ ఉద్యోగం సంపాయించగలిగాను ఇందులో చేరి మూడేళ్లయింది" నేను వరుసగా చెప్పాను

"జీతం ఎంత వస్తుంది?" అడిగారు.

"మూడొందలు సార్!" అన్నాను నేను

తర్వాత స్టేజ్ నాయుడుపేట

నాయుడుపేటకు ఆరు మైళ్లివతల "పండూరుగేటు"ని ఒక రైల్వే లెవల్ క్రాసింగ్ వుంది

"పండూరు గేటు - వేసివుంటుందా?" వున్నట్లుండి అడిగారు మాస్టారు

"ఏమో సార్! యిప్పుడు హౌరా ఎక్స్‌ప్రెస్‌కు టైమ్ వేస్తే వేసివుండవచ్చు" అన్నాను

"వేసివుంటే బాగుణ్ణు" గొణుక్కున్నట్లుగ అన్నారు మాస్టారు నాకు కాస్త ఆశ్చర్యమే కలిగింది ఏమంటే రైలు గేటు వెయ్యకుండా వుంటే ప్రయాణం త్వరగా సాగుతుందని ఎవరైనా ఆశిస్తారు.

"ఏం మాస్టారు?" అన్నాను నేను.

"ఏం లేదులే" అంటూ పుస్తకంలో తల

చిన్న సాయం

దూర్చారు మాటలలోనే పండూరు గేటు వచ్చింది గేటు తీసేవుంది బస్సు రైల్వే లైను దాటేసింది మాస్టారు ముఖంలో నిరాశాచ్ఛాయలు కనిపించాయి

"నాయుడుపేట చేరేందుకిక ఎంతసేపు పడుతుంది?" మాస్టారు అడిగారు

"ఇంకో పది నిమిషాల లోపలే"

"అక్కడ ఎంతసేపాగుతారు?"

"ఎక్కువసేపు ఆగేదిలేదు ఇది ఎక్స్‌ప్రెస్ సర్వీసు ప్రయాణీకులు దిగడం ఎక్కడమే ఆలస్యం" జవాబిచ్చాను నేను

మాస్టారుకు మళ్లీ ఏదో నిరాశ కలిగింది

బస్సు నాయుడుపేట స్టాండులో ఆగింది

ప్యాసింజర్లు కొంతమంది దిగారు, మరి కొంతమంది ఎక్కారు నేను రైట్ చెప్ప బోతున్నాను,

"గిరీ! చిన్న సాయం చేసిపెడతావా?" అడిగారు సంకోచంగా

"చెప్పండి మాస్టారు!"

మా చిన్ననాటి ఉపాధ్యాయునికి చిన్న సాయం చేయడంకంటే మరేముంది?

"రెండు నిమిషాలు బస్సు నిలుపు" అంటూ కుడిచేతి అయిదు వేళ్ళలో నాలుగు వేళ్ళు ముడిచి, చూపుడు వేలు సగం వంచి చూపించారు

"అలాగే సార్!" అని డ్రైవరువైపు తిరిగి "రామారావ్! కొంచెం ఇంజన్ ఆఫ్ చేసుకో" అని డ్రైవరుతో చెప్పాను

రామారావు ఇంజన్ ఆఫ్ చేశాడు

"వెళ్లిరండి" అన్నాను

మాస్టారు స్వర్గానికి దారి దొరికనంతగా సంతోషపడిపోతూ, బస్సు దిగి కాల్వగట్టువైపు పరుగెత్తారు

మాస్టారు త్వర త్వరగా తిరిగొచ్చారు

"రక్షించావ్! నెల్లూరు నుండి బిగబట్టుకొని వస్తున్నాను" అన్నారు మాస్టారు నింపాదిగ; సీట్లో కూర్చుంటూ

ఆ రోజు మాస్టారు "అదేంటిరా! నాకలాంటి అవసరం వస్తే మాత్రం నీతో చెబుతానా?" అని ప్రశ్నించారు అది ఈరోజు కాకతాళీయంగా జరిగింది. ఆ విషయం మాస్టారుకు గుర్తు చేయడం యిష్టంలేక చేతనున్న పంచింగ్ మిషన్ బస్సు కమ్మికేసి టకటక కొట్టి బస్సు కదిలించమని ఆదేశమిచ్చాను బస్సు బయలుదేరింది